# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ సోమవారం 01 సెప్టెంబర్ 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:03 సంచిక: 33

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




-3లో

న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలో "అన్నదానం".



# ఎమ్మెల్సీ కవిత పై వేటు

- బిఆర్ఎస్ పార్టీ సంచలన నిర్ణయం
- పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్
- హరీష్, సంతోష్‌లపై విమర్శలతో పార్టీ సీరియస్
- అధ్యక్షుడి ఆదేశాలతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన

-2లో

కేసీఆర్‌కు మరక ఎలా అంటిందో గులాబీ శ్రేణులు ఆలోచించాలి? పక్కన ఉన్న వాళ్ల వల్లే ఆయనకు ఈ దుస్థితి వచ్చింది. అందువల్లే తెలంగాణ అంటే గిట్టని, పక్క రాష్ట్రం ఎజెండాను అమలుచేసే సీఎం రేవంత్‌రెడ్డి సైతం కేసీఆర్‌ను విమర్శించే పరిస్థితి వచ్చిందన్నారు.



ఇటీవలి కాలంలో కవిత ప్రవర్తనా తీరు పార్టీకి నష్టం చేకూర్చే విధంగా ఉందంటూ బీఆర్ఎస్ అధిష్టానం ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. ఈ మేరకు బీఆర్ఎస్ అధిష్టానం అధికారిక ప్రకటన విడుదల చేసింది. అయితే, తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో కవిత.. తన ముఖ్య అనుచరులతో సమాలోచనలు జరుపుతున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. అంతేకాదు.. ఎమ్మెల్సీ పదవిపై బీఆర్ఎస్ ఫిర్యాదు చేయక ముందే ఆ పదవికి కూడా రాజీనామా చేయాలని కవిత భావిస్తున్నారు.

## పార్టీకి ,ఎమ్మెల్సీ పదవికి రాజీనామా ?

అనుచరులతో చర్చిస్తున్న కవిత

నేడు మీడియా ముందుకు వచ్చే అవకాశం



భారత రాష్ట్ర సమితి
BHARAT RASHTRA SAMITHI

పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాలతో పార్టీ నుంచి కవితను స్పస్పెండ్ చేస్తూ బీఆర్ఎస్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. కవిత పార్టీకి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే అంశాన్ని హైలెట్ చేస్తూ బీఆర్ఎస్ నోట్‌ను విడుదల చేసింది. ఆ నోట్‌లో కవితపై వేటు గల కారణాల్ని ప్రస్తావించింది.

# ఉచిత విద్యుత్ అంటే వైఎస్

- ఆరోగ్యశ్రీ అన్నా..వైఎస్సే
- ఎవ్వరు కూడా రద్దు చేయని పథకాలు అవి
- వైఎస్ బాటలోనే తానూ ముందుకు వెళుతున్నా
- వైఎస్ కలలుకన్న ప్రాణహిత చేపట్టి పూర్తి చేస్తాం
- వైఎస్సార్ మెమోరియల్ అవార్డుల కార్యక్రమంలో సిఎం రేవంత్
- సేంద్రియ వ్యవసాయవేత్త సుభాష్ పాలేకర్‌కు అవార్డు అందచేత

'వైఎస్సార్ స్ఫూర్తితోనే మేము రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా కొనసాగిస్తున్నాం. రాష్ట్రంలో మూడు కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామంటే, ఆ స్ఫూర్తి కూడా వైఎస్సార్‌దేనని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ఆనాడు 'వరి వేసుకుంటే ఉరి'

-2లో

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక..




## ఓటర్ల సంఖ్య 3.92లక్షలు!

హైదరాబాద్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో త్వరలో ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆ నియోజకవర్గంలో ఓటర్ల వివరాలను ఎన్నికల సంఘం ప్రకటించింది. జూబ్లీహిల్స్ పరిధిలో 3,92,669 మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొంది. వీరిలో 2,04,288 మంది పురుషులు కాగా, 1,88,356 మంది మహిళలు, 25 మంది ఇతరులు ఉన్నట్లు తెలిపింది. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు ఉంటే ఈ నెల 17 వరకు దరఖాస్తులు ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్‌రెడ్డితెలిపారు. కొత్తగా ఓటు నమోదు, చిరునామా మార్పుల కోసం కూడా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 29 వరకు అభ్యంతరాలు, దరఖాస్తులను పరిశీలించి 30న ఓటర్ల తుది జాబితా ప్రకటిస్తామనివెల్లడించారు. నియోజకవర్గంలో 139 భవనాల్లో 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.



# కాళేశ్వరం నివేదికపై సీబీఐ విచారణకు హైకోర్టు బ్రేక్

## తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్:కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. కాళేశ్వరం కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. కేసీఆర్, హరీశ్‌రావు దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్లకు విచారణార్హత లేదని రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ వాదించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఆధారంగా సీబీఐ దర్యాప్తు చేపడుతుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తదుపరి విచారణను న్యాయస్థానం అక్టోబర్ 7కి వాయిదా వేసింది. కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోకుండా.. ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. న్యాయస్థానంలో వారు వేసిన పిటిషన్లకు అర్హత లేదని అడ్వకేట్ జనరల్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు.కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్‌పై అసెంబ్లీలో చర్చించినట్లు- కోర్టు దృష్టికి ఏజీ తీసుకెళ్లారు. ఈ కేసును తెలంగాణ ప్రభుత్వం సీబీఐకి అప్పగించనున్నట్లు- హైకోర్టుకు తెలిపారు. ఇప్పటివరకూ వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని న్యాయస్థానానికి స్పష్టం చేశారు. సీబీఐ విచారణ తర్వాత కేసీఆర్, హరీష్‌రావులపై చర్యలు ఉంటాయని హైకోర్టుకు అడ్వకేట్ జనరల్ వెల్లడించారు. కాగా, తదుపరి విచారణ వరకు వారిపై చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్ల విచారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది.

# ఆర్థిక సవాళ్లున్నా తగ్గేదేలే!

- ఏప్రిల్-జూన్‌లో 7.8% వృద్ధి సాధించాం
- 10 సెమీకండక్టర్ ప్రాజెక్టుల్లోకి రూ.1.58 లక్షల కోట్లు
- సెమీకాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోదీ
- తొలి దేశీయ తయారీ చిప్ ఆవిష్కరణ
- మేకిన్ ఇండియా తొలి బిట్ చిప్‌ను ప్రధాని మోదీకి అందజేస్తున్న కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్



దిల్లీ: త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. భారత్ అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. అందుకు ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో సాధించిన జీడీపీ వృద్ధి గణాంకాలే నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. దిల్లీలోని యశోభూమిలో 'సెమీకాన్ ఇండియా 2025' సదస్సును ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితులు, ఆర్థిక సవాళ్లున్నా తొలి త్రైమాసికంలో మన దేశం 7.8 శాతం వృద్ధి రేటు సాధించింది. ఈ సదస్సులో 50 దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొనడం సంతోషంగా ఉంది. ప్రపంచ దేశాలకు భారత్‌పై నమ్మకం పెరిగింది. సెమీ కండక్టర్ల రంగంలో ప్రపంచ దేశాలు మనతో కలిసి వస్తున్నాయి. మన దేశం త్వరితగతిన సరికొత్త శిఖరాలు అధిరోహిస్తోంది' అని అన్నారు.

**ఎన్ని అడ్డంకులు ఎదురైనా..**

అమెరికా విధిస్తున్న సుంకాలను ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల ఆర్థిక స్వార్థం వల్ల మనకు ఎన్ని అడ్డంకులు ఎదురైనప్పటికీ భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని తెలిపారు. భారత్‌పై అమెరికా భారీగా పన్నులు విధిస్తున్న నేపథ్యంలో ప్రధాని మాటలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందన్నారు. అంతర్జాతీయంగా అనిశ్చితులు ఉన్నా భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రపంచంలోని వివిధ కంపెనీలు మేకిన్ ఇండియా కోసం భారత్‌కు తరలి రావాలని.. ఇక్కడి నుంచి ప్రపంచం కోసం తయారీ చేపట్టాలని పిలుపునిచ్చారు. భారత్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత వంటి పలు మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. వృద్ధి కేవలం ఒక రంగానికి పరిమితం కాకుండా అన్ని రంగాల్లోనూ కనిపిస్తోందన్నారు. భారత్‌లో తయారైన ఉత్పత్తులను వినియోగిస్తున్నట్లు ప్రపంచ దేశాలన్నీ చెప్పుకొనే రోజు త్వరలోనే వస్తుందని పేర్కొన్నారు.



-2లో

# అఫ్గాన్‌లో మరోమారు భూకంపం

వరుసగా రెండోసారి కంపనలతో భారీ నష్టం

సుమారు 1400మందికి పైగా మృత్యువాత

వేగుచుక్క

## అఫ్ఘాన్‌లో మరోమారు భూకంపం



కాబూల్: ఆఫ్ఘానిస్థాన్‌లో మళ్లీ భూకంపం సంభవించింది. దీంతో 1400 మందికి పైగా మరణించినట్లు- యూఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. మంగళవారం సంభవించిన ఈ భూకంప తీవ్రత 5.2 గా నమోదు అయిందని పేర్కొంది. భూకంప కేంద్రాన్ని సైతం గుర్తించినట్లు- తెలిపింది. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ నగరానికి ఈశాన్య ప్రాంతంలో 34 కిలోమీటర్ల దూరంలో ఈ భూకంపం సంభవించిందని వివరించింది. పాకిస్థాన్ సరిహద్దులకు సమీపంలోని మారుమూల పర్వత ప్రాంతంలో ఆదివారం అర్ధరాత్రి 6.0 తీవ్రతతో భూకంప సంభవించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 800 మందికి పైగా మరణించారు. ఈ భూకంపం ఘటన చోటు- చేసుకున్న కేవలం రెండు రోజులకే మళ్లీ తాజాగా భూకంపం సంభవించింది. అయితే మంగళవారం సంభవించిన భూకంపం అనంతరం వరుసగా ఐదు ప్రకంపనలు సంభవించాయి. దీంతో మరణాల సంఖ్య భారీగా పెరిగింది. అలాగే వేలాది మంది గాయపడ్డారు. ఆస్తి నష్టం సైతం భారీగా ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆఫ్ఘానిస్థాన్.. ప్రపంచంలోనే అత్యంత పేద దేశాలలో ఒకటి. అలాంటి ఆ దేశాన్ని 2021లో తాలిబన్లు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత ఆ దేశానికి అంతర్జాతీయ సహాయం అందడం క్రమంగా తగ్గిపోయింది. అంతేకాకుండా.. ఆ దేశాన్ని ప్రకృతి విపత్తులు సైతం చుట్టు-ముడుతున్నాయి.మంగళవారం సంభవించిన భూకంపంపై తాలిబన్ల ప్రధాన ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ మాట్లాడుతూ.. కునార్ ప్రావిన్స్ ఒక్క ప్రాంతంలోనే 1,411 మంది మరణించారని తెలిపారు. అలాగే దాదాపు 3 వేలకుపైగా ప్రజలు గాయపడ్డారని వివరించారు. ఇక పొరుగునున్న నంగర్హార్‌లో మృతులతోపాటు- గాయపడిన వారు సంఖ్య భారీగా ఉంటు-ందన్నారు. వేలాది ఇళ్లు నేలమట్టమయ్యాయని చెప్పారు.

## ఉచిత విద్యుత్ అంటే వైఎస్




హైదరాబాద్: రైతులకు ఉచితవిద్యుత్ అందించాలన్న సంకల్పంతో దానిని అమలుచేయడం ద్వారా మాజీ సీఎం దివంగత వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తులోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్సార్ అమలు చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదు. ఆయన స్ఫూర్తిని తమ ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్‌పల్లాలో నిర్వహించిన వైఎస్సార్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుభాష్ పాలేకర్‌కు వైఎస్సార్ మెమోరియల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతుల విద్యుత్ బకాయిలు రద్దు చేయడంతో పాటు-, వారిపై కేసులు కొట్టివేసి వైఎస్సార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఉచిత విద్యుత్ ఎవరు ఇచ్చినా ఆయన పేరే గుర్తుకు తెచ్చుకుంటారని చెప్పారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.2లక్షలు ఉంటే రూ.10లక్షలు చేశాం. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే రైతుల రుణమాఫీ అమలు చేశాం. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోవడంతో రాష్ట్రంలోని రైతులకు యూరియా సమస్య వచ్చింది. సుభాష్ పాలేకర్ చెప్పినట్లు- సేంద్రియ వ్యవసాయం చేస్తే ఉపయోకరంగా ఉంటుంది. ఆ దిశగా రసాయన వ్యవసాయం నుంచి సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని అన్నారు. వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని, ఆయన పాలన స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. స్నేహానికి, పాలనకు వైఎస్సార్ ఒక నిలువుటద్దమని, ఆయన ఆశయాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చాలా మంది మిత్రులుగా మన చుట్టూ చేరతారు. కానీ అధికారం పోగానే ఆ మిత్రులు కూడా మాయమైపోతారు. అయితే, వైఎస్సార్-కేవీపీల స్నేహం అలాంటిది కాదు. విద్యార్థి దశ నుంచి వైఎస్సార్ మరణం వరకు కేవీపీ ఆయనకు తోడుగా నిలిచారు. ఇప్పటికీ వైఎస్సార్ ఆలోచనలనే కేవీపీ కొనసాగిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. నేను సీఎం అయ్యాక వారానికి ఒకరిద్దరు నన్ను కలిసి, 'అన్నా, నేను మీకు కేవీపీలా పనిచేస్తా, అన్నీ నేనే చూసుకుంటా' అని చెబుతుంటారు. నేను వారికి ఒకటే చెప్పాను.. ఈ తరానికి వైఎస్ ఒక్కరే ఉంటారు.. కేవీపీ కూడా ఒక్కరే ఉంటారు. ఎవరూ కేవీపీ కాలేరు. అందుకు సర్వం వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలి. వైఎస్సార్ సైతం తనపై వచ్చిన తప్పిదాలను తన ఖాతాలో వేసుకొని, జరిగిన మేలును కేవీపీ ఖాతాలో వేసే గొప్ప మనసున్న వ్యక్తి అని రేవంత్ రెడ్డి ఉద్వేగంగా ప్రసంగించారు.వైఎస్సార్ రైతుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని, ముఖ్యమంత్రులు మారినా ఆయన ప్రవేశపెట్టిన పథకాలను మార్చే సాహసం కూడా చేయలేని విధంగా వాటిని తీర్చిదిద్దారని సీఎం అన్నారు. 'వైఎస్సార్ స్ఫూర్తితోనే మేము రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా కొనసాగిస్తున్నాం. రాష్ట్రంలో మూడు కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామంటే, ఆ స్ఫూర్తి కూడా వైఎస్సార్‌దేనని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ఆనాడు 'వరి వేసుకుంటే ఉరి' అన్నారు. కానీ మేము 'వరి వేసుకోండి, మేమే కొంటాం' అని చెప్పి బోనస్ కూడా ఇస్తున్నాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అవసరమైనంత యూరియాను కేటాయించలేదని ఆరోపించిన రేవంత్ రెడ్డి, దీనికి ప్రత్యామ్నాయంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులను ప్రోత్సహించాలి. దీనిపై మంత్రులు శ్రీధర్ బాబు, భట్టి విక్రమార్క దృష్టి సారించి, ప్రభుత్వ పరంగా ఒక ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. నీటిపారుదల ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ, నేను ఇప్పుడు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల గురించి మాట్లాడను. కానీ వైఎస్సార్ కలలుగన్న తుమ్మిడిహట్టి ప్రాజెక్టును ఆయన ఆలోచన ప్రకారమే నిర్మించి తీరుతాం. దాన్ని గత పాలకులు మార్చారు, మేము దాన్ని సరిదిద్దుతాం అని హామీ ఇచ్చారు. నల్గొండ ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. దాన్ని పూర్తి చేసే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. గోదావరి జలాలు చేవెళ్ల నుంచి ప్రాణహిత వరకు తరలించాలని వైఎస్సార్ ఆలోచన చేశారు. గోదావరిపై తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్ మేమే కడతాం. ఫ్లోరైడ్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. వాటిని అధిగమించడానికి రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును చేపట్టారు. అది పూర్తయితే నల్గొండ జిల్లాలో 3.60లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు వచ్చేది. ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ ప్రజల రుణం తీర్చుకుంటాం. ఈదేశానికి రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలని వైఎస్సార్ అనే వారు. ఆయన కోరిక తీర్చే బాధ్యతను నేను, షర్మిల, కేవీపీ సహా మేమంతా తీసుకుంటాం. ప్రజల సహకారం కూడా కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్‌బాబు, కేవీపీ రామచందర్‌రావు తదితరులు హాజరయ్యారు.

# కుటుంబం కన్నా పార్టీయే ముఖ్యం



హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ సస్పెన్షన్ వేటు- వేయడంపై ఆ పార్టీలోని సీనియర్ నేతలు సత్యవతి రాథోడ్, గొంగిడి సునీత స్వాగతించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నేతలు మాట్లాడుతూ.. మూడు నెలలుగా కవిత చేస్తున్న ఆరోపణలపై తమ పార్టీ అధినేత కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. తమ పార్టీ నాయకుడు తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని స్పష్టం చేశారు. ఆయన నిర్ణయానికి తాము మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. కవితను సస్పెండ్ చేయడంతో మహిళలు ఎక్కువగా సంతోషిస్తున్నారని పేర్కొన్నారు. కవిత తీరు బీఆర్ఎస్ కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని చెప్పారు. సోమవారం కవిత చేసిన వ్యాఖలతో కేసీఆర్ చాలా బాధపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టాన్ని నివారించడం కోసం కార్యకర్తలకు మనో ధైర్యం ఇవ్వడం కోసం కవితని సస్పెండ్ చేశారని వివరించారు. పార్టీకి నష్టం చేస్తే సొంత కుటుంబ సభ్యులపైన కూడా చర్యలు తీసుకుంటానని కేసీఆర్ గతంలో చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ గుర్తు చేశారు. కోట్ల మంది పార్టీ కార్యకర్తల కంటే పేగు బంధం ఎక్కువ కాదంటూ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. తాము ఎన్నిసార్లు చెప్పినా కవిత.. తన వైఖరిని మాత్రం మార్చుకోలేదన్నారు. పార్టీ కంటే ఎవరు పెద్ద కాదని చెప్పారు. కవిత వ్యాఖ్యలు.. పార్టీ నేతలను మనోవేదనకు గురిచేశాయని చెప్పారు.

కవిత వెనుక ఎవరో ఉండి మాట్లాడుతున్నారని ఈ సందర్భంగా సందేహం వ్యక్తం చేశారు. తమ నాయకుడి బిడ్డగా కవితంటే తమకు గౌరవం ఉందన్నారు. కానీ ఆమెకు దక్కిన గౌరవాన్ని కాపాడుకో లేక పోయిందని విచారం వ్యక్తం చేశారు. పార్టీ ఉంటే ఎంత పోతే అనడం ఏంటంటూ కవితను ఈ సందర్భంగా ఆమె సూటిగా ప్రశ్నించారు. మరి నువ్వు ఉంటే ఏంటి? పోతే ఏంటి? అంటూ కవితకు సత్యవతి రాథోడ్ చురకలంటించారు. బిఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తానంటే తానే వద్దనట్లు- కవిత చెప్పారని.. అలాంటి ఆమె మీద కేసీఆర్‌కు ఎంత ప్రేమ ఉందో తెలుస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవిత తనకు తానే గొయ్యి తీసుకుందని గొంగిడి సునీత స్పష్టం చేశారు. కేసీఆర్‌ను గౌరవించినట్లే కవితను సైతం తెలంగాణ సమాజం గౌరవించిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ఉంది కాబట్టే కవితకు ఎంపీగా, ఎమ్మెల్సీగా పోటీ- చేసేందుకు బి ఫాం ఇచ్చారన్నారు. అది మరిచి పార్టీ ఉంటే ఎంత పోతే ఎంత అంటారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలో అడుగు పెట్టీ- చూడండంటూ కవితకు గొంగడి సునీత సవాల్ విసిరారు.

నిన్ను నిలదీసేందుకు సిద్ధంగా ప్రజలు ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ నీకు నచ్చక పోవచ్చు.. కానీ తెలంగాణ సమాజం మాత్రం బీఆర్ఎస్ పార్టీని కోరుకుంటు-దని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసిన వారిలో మీరు ఒకరిగా మిగలాలంటే తాము చేసేది ఏమిలేదని కవితకు గొంగడి సునీత సూచించారు. బీఆర్ఎస్ పార్టీలోని సీనియర్ నేతలు హరీష్ రావు, సంతోష్‌లపై కవిత చేసిన వ్యాఖ్యలు తనను బాధించాయన్నారు. ఈ పార్టీని నమ్ముకుని ఎంతో మంది ఉన్నారని చెప్పారు. అలాంటి పార్టీ ఉంటే ఎంత పోతే ఎంత అంటే బాధేసిందన్నారు. పేగు బంధం కంటే పార్టీ బంధం గొప్పదని కేసీఆర్ నిర్ణయించారని తెలిపారు. కేసీఆర్ నిర్ణయాన్ని తాను స్వాగతిస్తున్నానని స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తల నిర్ణయం మేరకే కల్వకుంట్ల కవిత సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టినందు వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. కవిత వ్యాఖ్యలు వెనుక కాంగ్రెస్ పార్టీ ఉందని ఆయన కుండ బద్దలు కొట్టారు. కల్వకుంట్ల కుటుంబాన్ని చీల్చాలని కాంగ్రెస్ పార్టీ కుట్ర పన్నిందని ఆరోపించారు. ప్రాంతీయ పార్టీలను చీల్చి వారి కుటు-ంబాలలో చిచ్చు పెట్టడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అంటూ అభివర్ణించారు. కర్ణాటక, తమిళనాడులో సైతం కాంగ్రెస్ పార్టీ ఇదే చేసిందని గుర్తు చేశారు.

# పార్టీకి ,ఎమ్మెల్సీ పదవికి రాజీనామా ?




హైదరాబాద్: బీఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కవితను సస్పెంచ్ చేయడంతో ఆమె ఎమ్మెల్సీ పదవితో పాటు, పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేసే యోచనలో మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని భావిస్తున్నట్లు- సమాచారం అందుతోంది. అదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేయాలని భావిస్తున్నారని అనుయాయులు అంటున్నారు. త్వరలో కవిత కొత్త పార్టీని ప్రకటిస్తారని కూడా ఆమె అనుచరులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే బుధవారం నాడు ఎమ్మెల్సీ కవిత మీడియా ముందుకు వస్తారని.. మీడియా ముఖంగానే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తారని ఆమె అనుచరులు చెబుతున్నారు.

ఇటీవలి కాలంలో కవిత ప్రవర్తనా తీరు పార్టీకి నష్టం చేకూర్చే విధంగా ఉందంటూ బీఆర్ఎస్ అధిష్టానం ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. ఈ మేరకు బీఆర్ఎస్ అధిష్టానం అధికారిక ప్రకటన విడుదల చేసింది. అయితే, తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో కవిత.. తన ముఖ్య అనుచరులతో సమాలోచనలు జరుపుతున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. అంతేకాదు.. ఎమ్మెల్సీ పదవిపై బీఆర్ఎస్ ఫిర్యాదు చేయక ముందే ఆ పదవికి కూడా రాజీనామా చేయాలని కవిత భావిస్తున్నారు. ఈ విధంగా బీఆర్ఎస్ పార్టీతో పూర్తిగా తెగదెంపులు చేసుకోవాలనే యోచనలో కవిత ఉన్నారని ఆమె అనుచరులు చెబుతున్నారు.

లిక్కర్ స్కామ్ కేసులో జైలు నుంచి బయటకు వచ్చినప్పటి నుంచి పార్టీ లైన్ దాటి అడుగులు వేస్తూ వస్తున్న కల్వకుంట్ల కవిత.. త్వరలోనే కొత్త పార్టీ పెట్టాలని నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. ఇప్పటికే జాగృతిని బలోపేతం చేస్తూ వచ్చిన కవిత.. అదే పేరుతో గానీ.. మరో పేరుతో గానీ కొత్త పార్టీ పెట్టాలని భావిస్తున్నారట. కొత్త పార్టీ ఏర్పాటుకు సంబంధించి సన్నాహాలు కూడా ప్రారంభించారని సమాచారం. బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్ ప్రకటన రావడంతో.. కొత్త పార్టీ వ్యవహారంలో కవిత మరింత స్పీడ్ పెంచ నున్నట్లు తెలుస్తోంది. బుధవారం మీడియా సమావేశంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## ఎమ్మెల్సీ కవిత పై వేటు

**హైదరాబాద్:** బిఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శులు సోమ భరత్‌కుమార్, టి.రవీందర్‌రావు పేరిట ఓ ప్రకటన విడుదల చేసింది.

ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు భారత రాష్ట్ర సమితికి నష్టం కలిగించేలా ఉన్నాయి. అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని భారత రాష్ట్ర సమితి పేర్కొంది. కవిత ప్రస్తుతం నిజామాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీగా ఉన్నారు. కొంతకాలంగా భారత రాష్ట్ర సమితితో విభేదిస్తున్న కవిత.. ఎక్కువగా తెలంగాణ జాగృతి తరఫున నిర్వహించే కార్యక్రమాలకే పరిమితమయ్యారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని.. తనపై కొందరు కుట్రలకు పాల్పడుతున్నారని ఇటీవల ఆరోపించారు. గతంలో పరోక్ష విమర్శలు చేసిన కవిత.. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్‌పై సీబీఐ విచారణ వరకు పరిస్థితి వచ్చాక.. పార్టీ ఉంటే ఎం? లేకపోతే ఎం? అని కవిత వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో పార్టీ విధానంతో ఆమె విభేదించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కవితను పార్టీ సస్పెండ్ చేసింది. ఇకపోతే కేసీఆర్‌కు మరక అంటించడంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ల అవినీతే ప్రధాన కారణమని.. ఇందులో ముఖ్యపాత్ర హరీశ్‌రావుదేనని కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. వీరిద్దరి వెనుక ఉండి కుట్రలు చేస్తున్నది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. కేసీఆర్‌పై అభాండాలు వేయడం.. కాళేశ్వరం బూచి చూపి సీబీఐ విచారణకు ప్రయత్నించడం చూసి ఆవేదన కలుగుతోందన్నారు. అమెరికా పర్యటన ముగించుకొని సోమవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్న కవిత విలేకరుల సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో అమెరికా పర్యటన అనంతరం.. కేసీఆర్ దేవుడని.. కానీ, ఆయన చుట్టూ దెయ్యాలున్నాయని పరోక్ష విమర్శలు చేసిన కవిత.. ఇప్పుడు నేరుగా హరీశ్‌రావు, సంతోష్‌లపై విరుచుకుపడ్డారు. కేసీఆర్‌కు మరక ఎలా అంటిందో గులాబీ శ్రేణులు ఆలోచించాలి? పక్కన ఉన్న వాళ్ల వల్లే ఆయనకు ఈ దుస్థితి వచ్చింది. అందువల్లే తెలంగాణ అంటే గిట్టని, పక్క రాష్ట్రం ఎజెండాను అమలుచేసే సీఎం రేవంత్‌రెడ్డి సైతం కేసీఆర్‌ను విమర్శించే పరిస్థితి వచ్చిందన్నారు. అవినీతికి పాల్పడిన హరీశ్, సంతోష్‌లు దగ్గరుండి మరీ కేసీఆర్‌ను బద్నాం చేయిస్తున్నారు. ఇందులో మేఘా కృష్ణారెడ్డి పాత్ర కూడా ఉంది. అవినీతి ఆరోపణలు ఉండడం వల్లే హరీశ్‌రావును రెండోసారి మంత్రివర్గంలోకి తీసుకోవడంలో జాప్యం చేశారు. అందుకే రెండోసారి నీటిపారుదల శాఖ కూడా ఇవ్వలేదు.

# గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్



బల్క్‌లోనే ఉందని, త్వరలో కంటైనర్ కార్గోగా మారాలని చెప్పారు. దుగరాజపట్నం సహా వివిధ ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్, రిపైర్లు, కం-టైనర్లు, షిప్ రీసైక్లింగ్ పరిశ్రమలు పెట్టేందుకు అవకాశం ఉందన్నారు. డిజిటల్ లాజిస్టిక్స్, కార్గో ట్రాకింగ్ వంటి సాంకేతికతలు రావాలి, పోర్టులు గ్రీన్ హబ్స్‌గా మారాలని చెప్పారు. ఏపీలో రైల్ లింక్డ్ టెర్మినళ్లు ఏర్పాటు-చేసేందుకు అవకాశం ఉందన్నారు. లాజిస్టిక్స్ కార్పోరేషన్‌ను కూడా ప్రత్యేకంగా ఏపీలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. లాజిస్టిక్స్ పార్కులు, పోర్టులు, అంతర్గత జలరవాణా మార్గాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈస్ట్ కోస్ట్‌లో ఏపీనే అగ్రస్థానంలో ఉందని, దీన్ని మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు పాలసీ రూపొందిస్తామని అన్నారు. దీనికి 15-20 మందితో కూడిన సలహా బోర్డును ఏర్పాటు-చేస్తామన్నారు. విశాఖ త్వరలోనే టెక్నాలజీ హబ్ ఆఫ్ ఇండియాగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున డేటా సెంటర్లు ఇక్కడికి వస్తాయని, సీ కేబుల్ ద్వారా ఇతర ప్రపంచం కూడా విశాఖతో అనుసంధానం అవుతుందన్నారు. ప్రపంచ ప్రమాణాలతో కూడిన లాజిస్టిక్స్ హబ్‌గా ఏపీ మారుతుందని అన్నారు. దక్షిణాదిలో ఏపీ నెంబర్‌వన్ రాష్ట్రంగా మారుతుంది. భవిష్యత్తులో రోడ్లు, రైలు, సముద్రం, ఎయిర్ లాజిస్టిక్స్ పెరుగుతాయి. రోడ్ల అనుసంధానం జరిగినట్లు- నదులను కూడా కలపాలి. ఇవాళ ఇళ్లపైనే విద్యుదుత్పత్తి చేసుకుంటున్నాం. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెరిగేలా అనేక చర్యలు చేపట్టాం. ఏఐ, క్వాంటమ్ వ్యాలీ పరిధి రోజు రోజుకూ పెరుగుతోంది. డ్రోన్లు, రోబోటిక్స్, ఐవోటీ-, సెన్సార్స్‌ను వాడుకుంటు-న్నాం. ప్రతిరంగంలోనూ స్పష్టమైన సమాచారం ఉంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించాం. వన్ ఫ్యామిలీ.. వన్ ఆంట్రప్రెన్యూర్.. అనేది నా లక్ష్యం అన్నారు. నీటి భద్రత విషయంలో అనేక సమస్యలు ఉన్నాయి. ఏపీకి 1,053 కి.మీ తీరప్రాంతం ఉంది. ఇది మనకు పెద్ద ఆస్తి. ప్రస్తుతం బల్క్ రూపంలోనే 90శాతం కార్గో రవాణా చేస్తున్నాం. ఎయిర్ కార్గో ద్వారా వేగంగా సరకులు పంపిణీ చేయవచ్చు. రైలు కనెక్టవిటీ-లో ఏపీ చాలా అనుకూలంగా ఉంది. లాజిస్టిక్స్ విషయంలో ఈస్ట్‌కోస్ట్‌లో మనదే అగ్రస్థానం కావాలి. ఇప్పటికే మనకు 6 పోర్టులున్నాయి.. మరికొన్ని పోర్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. 2046 నాటికి పోర్టులన్నీ పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. ప్రతి 50 కి.మీ దూరానికి ఒక పోర్టు ఉండేలా చూస్తాం. ఫార్మా, ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో ఏపీదే అగ్రస్థానం. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిలోనూ మంచి వృద్ధి సాధిస్తున్నాం. మన పోర్టుల అభివృద్ధికి సహజసిద్ధ వనరులు ఉన్నాయి. షిప్‌బిల్డింగ్ విషయంలో మనదేశం చాలా వెనుకబడి ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ఎయిర్‌కార్గో వసతులు అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా లాజిస్టిక్ సంస్థల ప్రతినిధులు కోరారు. ఈ సమ్మిట్‌లోనే ఎయిర్‌కార్గో ఫోరమ్ ఇండియా లోగోను సీఎం ఆవిష్కరించారు. దాదాపు 20 కంపెనీల సీఈవోలు సదస్సులో పాల్గొన్నారు.సమావేశంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, డోలా బాలవీరాంజనేయ స్వామి, మారి-టైమ్ బోర్డు అధికారులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనోత్సవానికి ఏర్పాట్లు.





**శోభాయాత్ర మార్గాన్ని పరిశీలించిన కలెక్టర్, సీపీ.**

**అపశృతులకు తావులేకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశం.**

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, సెప్టెంబర్ 2**

: ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య, ఇతర అధికారులతో కలిసి ప్రత్యేక బస్సులో కలెక్టర్ మంగళవారం వినాయక శోభాయాత్ర కొనసాగే మార్గాలను పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతం నుండి శోభాయాత్ర ప్రారంభం కానుండగా, భారీ విగ్రహాలను నిమజ్జనం చేసే యంచ శివారులోని గోదావరి బ్రిడ్జి వరకు గల మార్గాన్ని కలెక్టర్, సీ.పీ నిశితంగా పరిశీలన జరిపారు. అక్కడక్కడా చెడిపోయి ఉన్న రోడ్డును యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రోడ్లకు ఇరువైపులా అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను పైకి భిగించాలని సూచించారు. జానకంపేట్ రైల్వే క్రాసింగ్ మీదుగా ఎనిమిది అడుగులకు పైబడి ఎత్తు కలిగిన విగ్రహాలను తరలించే వీలు లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గంగా నందిపేట మండలంలోని ఉమ్మెడ గోదావరి బ్రిడ్జి వద్ద భారీ విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మెడ మార్గాన్ని, బ్రిడ్జి వద్ద గోదావరి ప్రవాహాన్ని పరిశీలించారు. యంచ గోదావరి బ్రిడ్జి తో పాటు, ఉమ్మెడ వద్ద భారీ విగ్రహాల నిమజ్జనం కోసం సరిపడా క్రేన్లను అందుబాటులో ఉంచాలని, తగిన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, జనరేటర్, అంబులెన్సు, మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిమజ్జనోత్సవంలో ఏ చిన్న అపశ్రుతి జరగకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. కాగా, నిజామాబాద్ నగరంలో శోభాయాత్ర కొనసాగే దుబ్బా ప్రాంతం నుండి వినాయక బావి వరకు గల ప్రాంతాలను సైతం కలెక్టర్, సీ.పీలు సందర్శించారు. వినాయక బావి వద్ద అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులతో కలిసి నిమ్మజన ఏర్పాట్ల విషయమై కలెక్టర్, సీ.పీ సమాలోచనలు జరిపారు. వినాయక నిమజ్జన శోభాయాత్రకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ శోభాయాత్ర నిర్వహించుకోవాలని సూచించారు. ప్రధానంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా, నీటిలో మునిగి గల్లంతు కావడం, రోడ్డు ప్రమాదాలకు గురి కావడం వంటి ఘటనలు ఎక్కువగా జరిగేందుకు ఆస్కారం ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్, ఫైర్, ఆర్ అండ్ బీ, ట్రాన్స్కో, పంచాయతీరాజ్, ఫిషరీస్, రెవెన్యూ తదితర శాఖలన్నీ సమన్వయంతో పని చేస్తున్నాయని తెలిపారు. జానకంపేట్ రైల్వే క్రాసింగ్ వద్ద హై వోల్టేజ్ విద్యుత్ లైన్ ఉన్నందున ఎనిమిది అడుగుల కంటే ఎక్కువ ఎత్తు కలిగిన భారీ విగ్రహాలను ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నిమజ్జనానికి ఉమ్మెడ గోదావరికి తరలించాలని సూచించారు. ఈ మేరకు ఉమ్మెడ వద్ద కూడా నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పోలీసులతో సమన్వయం చేసుకుని, వారి సూచనలు పాటిస్తూ,
నిర్దేశించిన మార్గం మీదుగా శోభాయాత్ర జరపాలని గణేష్ మండపాల నిర్వాహకులను కలెక్టర్ కోరారు.

కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ అంకిత్, కిరణ్ కుమార్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా, భైంసా డివిజన్ సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఏసీపీలు రాజా వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మస్తాన్ రావు, మున్సిపల్, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక, ఫిషరీస్, పంచాయతీరాజ్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు ఉన్నారు.స్త్ర

## ఖైరతాబాద్ గణేశుని దర్శించుకున్న మంచాల జ్ఞానేందర్ దంపతులు.

**వేగుచుక్క న్యూస్,హైదరాబాద్**





: దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవంను సందర్శించేందుకు ప్రతి ఏడాది లక్షలాది మంది భక్తులు తరలి వస్తారు. ఈ సందర్భంగా మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్, శ్రీ వారాహి దేవాలయం చైర్మన్ మంచాల జ్ఞానేందర్ దంపతులు మంగళవారం ఖైరతాబాద్ గణేశుని దర్శించుకున్నారు. ప్రతీ ఏటా ప్రత్యేకంగా ప్రతిష్టించే ఖైరతాబాద్ గణేశుడి విగ్రహం అద్భుతమైన కళాఖండం అని, భక్తుల విశ్వాసానికి ప్రతీక అని జ్ఞానేందర్ దంపతులు తెలిపారు. దేశంలోని ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని గణనాయకుడి వద్ద ప్రార్థించినట్టు చెప్పారు.ఇక ఈ ఏడాది ఖైరతాబాద్ గణేశుడిని ప్రత్యేకంగా " విశ్వశాంతి మహాశక్తి" రూపంలో అలంకరించడం విశేషమని వారు అన్నారు. మహాగణపతి ప్రతిష్టించిన ప్రతిసారీ భక్తుల కోరికలు తీర్చే వినాయకుడు అని భావిస్తారని పేర్కొన్నారు.
దీంతో పాటు గణేశ్ నవరాత్రుల్లో జరిగే సేవా కార్యక్రమాలు ఖైరతాబాద్ గణనాయకుడి విగ్రహాన్ని దర్శించుకోవడానికి దేశం నలుమూలల నుంచి భక్తులు వస్తుండటం సంతోషకరమని అన్నారు. హైదరాబాదు నగరం గణేశ్ ఉత్సవం సమయంలో ఆధ్యాత్మిక కాంతితో నిండిపోతుందని, ప్రతి వీధి గణపయ్య శోభాయాత్రలతో సందడిగా మారుతుందని దంపతులు వ్యాఖ్యానించారు. "మా కుటుంబం తరపున ప్రతి ఏడాది గణనాయకుడిని దర్శించుకోవడం మా భాగ్యం. గణేశుడి దయతో మేము ఎల్లప్పుడూ ప్రజా సేవలో కొనసాగుతాం. మా ట్రస్ట్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగిస్తాం" అని తెలిపారు.

## న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలో "అన్నదానం".











**గణనాథున్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ దంపతులు.**

**పెద్ద ఎత్తున పాల్గొన్న కాలనీ వాసులు.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

నగరంలోని న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలో గల హనుమాన్ ఆలయంలో మంగళవారం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యాలో ఈ కార్యక్రమం చేపట్టగా, పెద్ద ఎత్తున కాలని ప్రజలు పాల్గొన్నారు. రూరల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ దంపతులు, బాజిరెడ్డి జగన్ ఆలయాన్ని సందర్శించి, గణనాథున్ని దర్శించుకునీ పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా మహిళా కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని సేవలు అందించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు లక్ష్మి నర్సయ్య, కార్యదర్శి బాల్ సింగ్, కంచేట్టి లక్ష్మణ్, కమలాకర్ రెడ్డి, హన్మంత్ రావు తో పాటు కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.





## నగరంలో గణేష్ శోభాయాత్ర రూట్ మ్యాప్ పరిశీలన.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**



నగరంలోని గణేష్ శోభాయాత్ర రూట్ మ్యాప్ ను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణ రెడ్డి, పోలీస్ కమీషనర్ పీ. సాయి చైతన్య కలిసి గణేష్ శోభాయాత్ర రూట్ మ్యాప్ ను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధాన రోడ్లు, శోభాయాత్ర మార్గాలు, నిమజ్జన గట్ల వద్ద తీసుకోవాల్సిన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం, విద్యుత్ సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలు భద్రతగా, శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు. నిమజ్జన రోజు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ గణేష్ నిమజ్జన ఏర్పాట్లకు సంబంధించి తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యేకు వివరించారు. అన్ని శాఖల సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అంకిత్, నగర మున్సిపల్ కమీషనర్ దిలీప్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆర్యనగర్‌లో అన్నదానం.



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**



నగరంలోని ఆర్య నగర్ కాలనీలోని ఆర్య నగర్ యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వినాయక వద్ద పూజలు చేసి అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అందరు పాల్గొని భక్తిశ్రద్ధలతో దేవుని దర్శనం చేసుకుని అన్నప్రసాదం స్వీకరించారు. అన్నదాన కార్యక్రమంలో యూత్ గణేష్ మండలి సభ్యులు ప్రణీత్, శ్యామ్ రెడ్డి, వర్ధన్ నితిన్ గౌడ్, మంగళ్, కీర్తి వర్ధన్, సాయి ఈశ్వర్,అర్జున్, నరసింహ, రాహుల్, ప్రజ్వల్, బబ్లు గౌడ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ ఐఎంబిఏ కోర్సును రెగ్యులర్ చేయాలి.

### - టీయూ వీసీకి పిడిఎస్ యు వినతి.

**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి,**




సెప్టెంబర్ 2: అత్యధిక శాతం పేద విద్యార్థులు చదువుకునే తెలంగాణ యూనివర్సిటీ లో ఐఎంబిఏ కోర్సును సెల్ఫ్ ఫైనాన్స్ గా మార్చటం సరైంది కాదని పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కు పిడిఎస్ యూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ, తెలంగాణ యూనివర్సిటీ లో మెజారిటీగా పేద విద్యార్థులు చదువుకుంటారని, రెగ్యులర్ కోర్సును సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుగా మార్చటం అంటేనే విద్యార్థులకు అదనపు ఆర్థిక భారం వేస్తూ అడ్మిషన్స్ తగ్గిపోయేలా చేసి కోర్సును ఎత్తివేసే కుట్ర అని విమర్శించారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన ట్యూషన్ ఫీజును పూర్తి స్థాయిలో ఇవ్వదని అన్నారు. విద్యార్థులకు వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాలపై ప్రభుత్వ మరియు యూనివర్సిటీ అధికారుల తీరు సరైంది కాదని అన్నారు. విద్యార్థులకు సకాలంలో ట్యూషన్ ఫీజు, స్కాలర్షిప్ లను విడుదల చేయాలని, పిజి ఇంటిగ్రేటెడ్ విద్యారులకు నెలకు 3000 రూపాయలు స్టైఫండ్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ తేయూ నాయకులు ప్రిన్స్, దేవిక, గౌతం రాజ్, బిందు, భారత్, అక్షయ్, తదితదిరులు పాల్గొన్నారు.

## షాంఘై సదస్సులో దౌత్య విజయం !

షాంఘై సదస్సు ఎలా ఉన్నా దాని ఫలితాలు మాత్రం ఇండియా కోరుకున్నట్లుగానే కనిపిస్తున్నాయి. ప్రధానంగా పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌కు కొంత అవమానకర పరిస్తితి తలెత్తింది. అలాగే ట్రంప్‌కు చురకు అంటించేలా మోడీ, జిన్‌పింగ్,పుతిన్‌లతో స్వేచ్ఛగా కలియతిరుగుతూ కనిపించారు. ఓ రకంగా భారత్, చైనాల మధ్య పెద్దగా సంబంధాలు లేవు. ఈ క్రమంలో తాజా సదస్సు ఓరకంగా ట్రంప్‌కు చెక్ పెట్టేలా ఉందనే భావించాలి. సుంకాలతో రెచ్చిపోతున్న ట్రంప్‌కు ఇది మింగుడు పడని వ్యవహారంగా చూడాలి. అలాగే ట్రంప్ వ్యతిరేక వర్గం కూడా ఈ సదస్సు ద్వారా అమెరికాకు తీవ్రనష్టం కలిగించే వ్యవహారంగా భావిస్తోంది. ఇదే అదనుగా కొందరు అప్పుడే విమర్శలు మొదలు పెట్టారు. ట్రంప్ భారీ సుంకాల మోతల దశలో చైనా వేదికగా సాగిన షాంఘై భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇకపోతే పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ సమక్షంలోనే షాంఘై సదస్సు వేదికపై భారతదేశానికి అత్యంత కీలకమైన దౌత్య విజయం దక్కింది. భారత్‌లోని కశ్మీర్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ షాంఘై సహకార శిఖరాగ్ర సదస్సు సంయుక్త తీర్మానంలో స్పందన వెలువడింది. ఇతర అంతర్జాతీయ విషయాలతో పాటు ఈ ఉగ్రదాడిని ప్రస్తావించిన షాంఘై సదస్సు విషయంలో భారతదేశానికి పూర్తి సంఘీభావం, సంపూర్ణ సహకారం ఉంటుందని ప్రకటించింది. రెండు నెలల క్రితం క్వింగ్డావో షాంఘైసదస్సులో తమ పట్టు నెగ్గకపోవడంతో వాకౌట్‌కు దిగిన భారత్ ఇప్పుడు తన పంతం నెగ్గించుకుంది. ఏప్రిల్ 22వ తేదీన పహల్గామ్ ఉగ్రదాడిని సభ్యదేశాలన్ని ఖండిస్తున్నాయని తీర్మానంలో తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఇటువంటి ఉగ్రదాడులకు ప్రేరకులు పాత్రధారులు సూత్రధారులు ఎవరైనా సరైన శిక్షలకు విచారణకు అర్హులు, వారికి తగు శిక్ష పడాల్సిందే అని తెలిపారు. ఉగ్రవాదం వేర్పాటువాదం, తీవ్రవాదం పట్ల ఎటువంటి ఉపేక్ష తగదు. ఏ దేశం కూడా ఉగ్రవాద స్థావరాలకు వేదికలు కారాదు. ఈ క్రమంలో ఎక్కడైనా ప్రయత్నాలు జరిగితే అటువంటి చర్యలను ఆయా దేశాల ప్రభుత్వాలు మొగ్గలోనే తుడిచిపెట్టాల్సి ఉంటుందని ప్రకటించారు. ఉగ్రవాదానికి ఊతం ఇస్తోన్న దేశాలను కూడా ఉగ్రవాద దేశాలుగా ప్రకటించాల్సి ఉందనే భారత్ వాదనకు షాంఘై సదస్సు మద్దతు పలికింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఏ కోణంలో ఉన్నా అది గర్హనీయం అవుతుంది. ఉగ్రవాద నిర్మూలనలో ద్వంద్వ ప్రమాణాలు, సాకులు వెతకడం కుదరదు. కేవలం ఈ జటిల సమస్య పరిష్కారమే లక్ష్యంగా అంతర్జాతీయ సమాజం కలిసికట్టుగా సాగాల్సి ఉందని ఈ సదస్సు ద్వారా పిలుపు నిచ్చారు. ఇది ఓ రకంగా పాక్‌కు చెంపదెబ్బగా భావించాలి. అలాగే పాక్‌ను సమర్థించిన చైనాకు కూడా ఓ హెచ్చరికగా చూడాలి. మొత్తంగా ఈ రెండు విషయాల్లో భారత్ ఓ రకంగా దౌత్య విజజయం సాధించిందనే చెప్పాలి. ఎందుకంటే అంతకు ముందు రెండు నెలల క్రితం చైనాలోని క్వింగ్డావోలో జరిగిన షాంఘై సదస్సులో ఇటువంటి ప్రకటన లేకపోవడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వాకౌట్ జరిపారు. ఇప్పుడు షాంఘై సదస్సు ద్వారానే భారత్ వాదనకు బలం చేకూరింది.

# అల్లు అర్జున్‌తో పవన్..



టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్ ఇంట విషాదం నెలకొన్న సంగతి తెలిసిందే. ఆయన నాన్నమ్మ, నిర్మాత అల్లు అరవింద్ తల్లి, దివంగత హాస్య నటుడు అల్లు రామలింగయ్య సతీమణి కనకరత్నమ్మ (94) నిన్న కన్నుమూశారు. పలువురు సినీ ప్రముఖులు ఆమె పార్థివదేహానికి నివాళులు అర్పించారు. మెగా ఫ్యామిలీలో అందరూ అల్లు నివాసానికి వెళ్లి ఆమెకు శ్రద్ధాంజలి ఘటించారు. అయితే వారితో పవన్ కళ్యాణ్, నాగబాబు కనిపించకపోవడం చర్చనీయాంశమైంది.

అల్లు కనకరత్నమ్మ కన్నుమూశారనే వార్త తెలియగానే చిరంజీవి, తన సతీమణి సురేఖతో కలిసి ఉదయాన్నే అల్లు నివాసానికి చేరుకున్నారు. అమ్మమ్మ చివరి చూపు కోసం రామ్ చరణ్ 'పెద్ది' షూటింగ్ ఆపేసి హుటాహుటిన మైసూర్ నుంచి హైదరాబాద్ కి వచ్చారు. సాయి ధరమ్ తేజ్, వరుణ్ తేజ్, వైష్ణవ్ తేజ్ వంటి మెగా హీరోలు కూడా అల్లు అర్జున్ నాన్నమ్మకి నివాళులు అర్పించారు. కానీ పవన్ కళ్యాణ్, నాగబాబు మాత్రం సోషల్ మీడియా వేదికగా ఆమెకు సంతాపం వ్యక్తం చేశారు. అయితే పవన్ కళ్యాణ్ నిన్ననే అల్లు కుటుంబాన్ని పరామర్శించారనే విషయం కాస్త ఆలస్యంగా బయటకు వచ్చింది. పవన్ కళ్యాణ్ ఆదివారం అర్థరాత్రి అల్లు నివాసానికి వచ్చి అల్లు అర్జున్, అల్లు అరవింద్ లను పరామర్శించారు. వైజాగ్ లో నిర్వహించిన 'సేనతో సేనాని' కార్యక్రమం ముగిసిన వెంటనే పవన్ హైదరాబాద్ వచ్చి, నేరుగా బన్నీ నివాసానికి వెళ్లారు. అల్లు కనకరత్నమ్మ మృతికి తన సంతాపాన్ని ప్రకటించారు. బన్నీ, అల్లు అరవింద్ పక్కనే కూర్చొని వారిని ఓదార్చారు. కాసేపు మాట్లాడిన తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయారు. అల్లు అర్జున్ ఇంటికి పవన్ కళ్యాణ్ వెళ్లిన వీడియోలు ప్రస్తుతం, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. బన్నీ, అల్లు అరవింద్ లతో జన సేనాని కలిసి ఉన్న ఫోటోలు కూడా నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. గత కొంతకాలంగా మెగా, అల్లు ఫ్యామిలీల మధ్య విభేధాలు వచ్చాయనే రూమర్స్ వినిపిస్తున్న వేళ.. వీరంతా ఒకచోట కలుసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. మరణం మన నుంచి మనుషుల్ని దూరం చేస్తుందని అంటారు.. అదే మరణం దూరమైన మనుషుల్ని దగ్గర చేస్తుంది అనడానికి ఈ ఫోటోనే సాక్ష్యం అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

# 'కాంచన 4'లో రష్మిక.. లారెన్స్ పెద్ద ప్లానింగే



శాండల్‌వుడ్‌లో కెరీర్ స్టార్ట్ చేసి టాలీవుడ్ మీదుగా బాలీవుడ్‌లో పాగా వేసింది కన్నడ బ్యూటీ రష్మిక మందానా . ఇటీవల యానిమల్, పుష్ప 2, ఛావా, కుబేర చిత్రాలతో బ్లాక్‌బస్టర్ హిట్లు అందుకుంది. వచ్చే దీపావళికి 'థామా' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతోంది. ఆయుష్మాన్ ఖురానా హీరోగా తెరకెక్కిన ఈ హారర్ లవ్‌స్టోరీ అక్టోబర్ 21న రిలీజ్ అవుతోంది. ఇటీవలే ఇందులో తడక అనే పాత్రలో నటిస్తోన్న రష్మిక ఫస్ట్ లుక్‌ని మేకర్స్ రిలీజ్ చేయగా ఆడియన్స్‌ని ఆకట్టుకుంది. రష్మిక మరో చిత్రం 'మైసా'లో యోధురాలిగా నటిస్తోంది. ఇందులో రక్తంతో తడిసిన మొహంతో కత్తి పట్టుకుని యాక్షన్ అవతార్‌లో కనిపిస్తోంది. ప్రస్తుతం రష్మిక నటించిన తెలుగు సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్' కూడా విడుదలకు సిద్ధంగానే ఉంది.

తాజాగా రష్మిక మందానా మరో హారర్ మూవీలో నటించనున్నట్లు తెలుస్తోంది. రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తూ తానే స్వయంగా దర్శకత్వం వహిస్తోన్న 'కాంచన' సినిమా ఎం పెద్ద హిట్ అయిందో తెలిసిందే. ఫస్ట్ మూవీ 'ముని'లో లారెన్స్ సరసన వేదిక నటించగా , సెకండ్ మూవీ 'కాంచన'లో లక్ష్మీరాయ్ అందాలు ఆరబోసింది. ఈ మూవీలో సీనియర్ నటుడు శరత్‌కుమార్ హిజ్రాగా నటించడం విశేషం. ఆ తర్వాత లారెన్స్, నిత్యా మీనన్, తాప్సి కలిసి కాంచన 2(తెలుగులో 'గంగ')లో నటించారు. ఆ తర్వాత 2019లో 'కాంచన 3'తో మరో హిట్ అందుకున్నాడు లారెన్స్. ఈ మూవీలో వేదిక, ఓవియా, నిక్కీ తంబోలి, రష్యా నటి రి జావి అలెగ్జాండ్రా కీలక పాత్రల్లో నటించగా లారెన్స్ ద్విపాత్రాభినయం చేశాడు. ప్రస్తుతం రాఘవ లారెన్స్ తన తమ్ముడు ఎల్విన్‌తో కలిసి 'బుల్లెట్టు బండి' అనే మూవీలో నటిస్తున్నాడు. మిస్టరీ, క్రైమ్, యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి తమిళ చిత్రం డైరీ ఫేం దర్శకుడు ఇన్నాసి పాండియన్ దర్శకత్వం వహిస్తున్నారు.

'కాంచన' సిరీస్ సినిమాలతో ప్రేక్షకుల్ని మెప్పించిన రాఘవ లారెన్స్.. ప్రస్తుతం ' కాంచన 4 ' మూవీ తీసే పనిలో ఉన్నారు. ఇందులోనూ ఆయనే హీరో కాగా.. పూజా హెగ్డే, నోరా ఫతేహి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఈ చిత్రంలో రష్మిక మందానా కూడా ప్రత్యేక పాత్రలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై చర్చలు కూడా పూర్తయినట్లు తెలుస్తోంది. 'కాంచన' సిరీస్ చిత్రాలకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. తన చిత్రాలతో లారెన్స్ ఎంతగా భయపెడతాడో.. హీరోయిన్ల గ్లామర్‌పై అంతకుమించి ఫోకస్ పెడతాడు. 'కాంచన 4'లో రష్మికని ఏ మేరకు వినియోగించుకుంటాడోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఇంకెన్ని సర్‌ప్రైజ్‌లు ఉన్నాయ్రా బాబూ



సూపర్‌స్టార్ రజినీకాంత్ ఇటీవల 'కూలీ'తో ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై లోకేష్ కనగరాజ్ డైరెక్షన్లో వచ్చిన ఈ మూవీ మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్నా కలెక్షన్లు ఫర్వాలేదనిపించింది. రూ.500 కోట్లకు పైగా కలెక్షన్లతో రజినీ స్టామినా ఏంటో నిరూపించింది. రజినీకాంత్ ప్రస్తుతం నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో 'జైలర్ 2'లో నటిస్తున్నారు. అంతేకాకుండా 'కల్కి 2898ఏడీ' డైరెక్టర్ నాగ్ అశ్విన్‌తో మరో సినిమా చేయనున్నారని ఇటీవల వార్తలొచ్చాయి. అయితే రజినీకాంత్ ఫోకస్ అంతా ఇప్పుడు 'జైలర్ 2' మీదే ఉంది. గతంలో వచ్చిన 'జైలర్' మూవీకి సీక్వెల్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో మోహన్‌లాల్, శివ రాజ్‌కుమార్‌లతో పాటు నందమూరి బాలకృష్ణ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఏపీకి చెందిన పవర్‌ఫుల్ పోలీస్‌గా 10 నిమిషాల పాటు బాలయ్య కనిపించనున్నారట. ఇందుకోసం ఆయన ఏకంగా రూ.22 కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు వార్తలొచ్చాయి. 'జైలర్ 2'పై తలైవా ఫ్యాన్స్ భారీ హైప్‌తో ఉన్నారు. ఇందులో వచ్చే ట్విస్టులు, క్యామి యో రోల్స్ గురించ వచ్చే వార్తల గురించి ఆసక్తి కనబరు స్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికరమైన న్యూస్ చక్కర్లు కొడుతోంది. ఈ మూవీలో బాలీవుడ్ నటి విద్యాబాలన్ కీలక పాత్రలో నటిస్తోందట. దీనిపై మేకర్స్ నుంచి ఎలాంటి అప్‌డేట్ లేకపోయినా న్యూస్ మాత్రం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఆమె ఎలాంటి పాత్రలో నటించబోతుంది అన్నది ఆసక్తికరంగా మారింది. ఈ న్యూస్ విన్న రజినీ ఫ్యాన్స్ నెల్సన్ దిలీప్‌కుమార్ ఏదో గట్టిగానే ప్లాన్ చేశాడని అంటున్నారు. గతంలో వచ్చిన 'జైలర్' మూవీకి ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టిన సంగతి తెలిసిందే. సుమారు రూ.600 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టిన ఈ చిత్రం కోలీవుడ్‌లో హయ్యస్ట్ గ్రాసర్స్‌లో ఒకటిగా నిలిచింది. దీంతో ఈ చిత్రానికి సీక్వెల్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని రజినీ ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి సంబంధించి వచ్చే అప్‌డేట్స్ ఆకట్టుకుంటున్నాయి. రజినీకాంత్ సూపర్‌క్రేజ్, నెల్సన్ దిలీప్ కుమార్ టేకింగ్, అనిరుధ్ మ్యూజిక్, కోలీవుడ్, బాలీవుడ్ స్టార్ల క్యామియోలతో ఈ మూవీ స్థాయి ఎక్కడికో వెళ్లిపోయేలా కనిపిస్తోంది. అయితే 'జైలర్' మాదిరిగానే సీక్వెల్‌తోనూ నెల్సన్ మ్యాజిక్ రిపీట్ చేస్తాడా.. అంచనాల్ని అందుకోగలడా అన్నది చూడాలి.




# డైలాగ్ కింగ్ సినీ ప్రస్థానానికి 50 ఏళ్లు.. శ్రీవారిని దర్శించుకున్న సాయికుమార్ ఫ్యామిలీ

డైలాగ్ కింగ్ సాయి కుమార్ ఈ ఏడాదితో ఇండస్ట్రీలో 50 ఏళ్ల సినీ ప్రయాణం పూర్తి చేసుకోనున్నారు. 1975 లో 'దేవుడు చేసిన పెళ్లి' సినిమాతో బాలనటుడిగా తెరం గేట్రం చేసిన ఆయన, గత ఐదు దశాబ్దాలుగా ప్రేక్షకుల ను అలరిస్తున్నారు. ఈ నేపథ్యంలో సాయి కుమార్ తన కుమారుడు ఆది, కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామి వారిని దర్శించుకు న్నారు. టిటిడే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనా యకుల మండ పంలో సాయి కుమార్ ఫ్యామిలీకి పండితులు శీర్వచ నం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

# బాలయ్యని చూస్తే కొట్టాలనిపిస్తుంది






గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఈ ఏడాది సంక్రాంతికి 'డాకు మహారాజ్'తో హిట్ అందుకున్న ఆయన ప్రస్తుతం బోయపాటి శ్రీను డైరెక్షన్లో 'అఖండ 2'లో నటిస్తున్నారు. సెప్టెంబర్ 25న రిలీజ్ కావాల్సిన ఈ సినిమాని వాయిదా వేస్తున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. అయితే మళ్లీ ఎప్పుడు రిలీజ్ చేసేది వెల్లడించలేదు. దీని తర్వాత ఆయన గోపీచంద్ మలినేనితో, క్రిష్ జాగర్లమూడితో సినిమాలు చేయనున్నారు. ఈ వయసులో కుర్రాళ్ల కంటే వేగంగా సినిమాలు తీస్తోన్న బాలయ్య ఎనర్జీని చూసేస్తే ముచ్చటేస్తుంటుంది. నందమూరి బాలకృష్ణ 50 ఏళ్ల సినీ ప్రస్థానం పూర్తిచేసుకున్న సందర్భంగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆయన్ని ఘనంగా సత్కరించింది. శనివారం హైదరాబాద్‌లో జరిగిన ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఇటీవల కాలంలో తన బీజీఎంతో బాలయ్య సినిమాలకు ప్రాణం పోస్తున్న తమన్ ఈ కార్యక్రమంలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.

'బాలకృష్ణ గారిని చూస్తే నాకు మాటలు రావు. ఆయన్ని ఏదైనా తీసుకుని కొట్టాలనిపిస్తుంది. బాలయ్య సినిమాలంటే మీకు అంత ఎనర్జీ ఎక్కడి నుంచి వస్తుందని చాలామంది నన్ను అడుగుతుంటారు. ఆ విషయం నాక్కూడా తెలియదు. ఆయన సినిమాలకి మ్యూజిక్ చేస్తున్నప్పుడు నా చేతుల్లో కొత్తగా కత్తులు, కర్రలు వచ్చేస్తాయి. అలా ఎందుకు జరుగుతుందో డాక్టర్స్ నా డీఎన్ఏని టెస్ట్ చేయాలి' అని సరదాగా అన్నారు తమన్. 'అఖండ 2' గురించి మాట్లాడుతూ.. ఆ సినిమాతో బాలయ్య బాబు అన్ని రికార్డులు తిరగరాస్తారు. 'అఖండ' కంటే ఎన్నోరెట్లు అద్భుతంగా ఉంటుంది. ఈరోజు బాలయ్య బుక్ రికార్డులు చూస్తున్నారు. త్వరలో రాబోయే 'అఖండ 2'తో ఇండస్ట్రీలో సరికొత్త రికార్డులు చూస్తారు' అంటూ హైప్ పెంచేశారు తమన్. చాలామంది తన కెరీర్‌ని 'అఖండ' బిఫోర్, ఆఫ్టర్ అని అంటున్నారని, తనకి ఇంత పేరు రావడానికి బాలయ్యే కారణమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బాలకృష్ణ మాట్లాడుతూ... ఎన్ని సినిమాలు చేశామన్నది తప్ప రికార్డుల గురించి నేను పట్టించుకోను. ఎప్పుడూ నాన్నగారి స్ఫూర్తితోనే ఆయన దారిలో వెళ్తుంటా. ఏపీలో ఫిల్మ్ ఇండస్ట్రీని డెవలప్ చేయాల్సిన అవసరం ఉంది. అక్కడ అద్భుతమైన లొకేషన్లు ఉన్నాయి. కళకి ప్రాంతం, భాషా అన్న భేదం లేదు. తెలుగు సినిమా ఆస్కార్ రేంజ్‌కి వెళ్లింది. తెలుగు వారి సత్తా ఏంటో సినిమాల ద్వారా ప్రపంచానికి చాటగలుగుతున్నాం. ఇది తెలుగువారిగా మనమంతా గర్వించాల్సిన సమయం' అని అన్నారు.




# తను లేకపోతే 'కలాం' బయోపిక్ లేదు



భారత మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం బయోపిక్ కోసం సినీ ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాకు బాలీవుడ్ డైరెక్టర్ ఓం రౌత్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆదిపురుష్ తర్వాత విరామం తీసుకున్న ఆయన, ఈసారి తన శ్రద్ధను మొత్తం ఈ ప్రాజెక్ట్‌పైనే కేంద్రీకరించారు. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఓం రౌత్, కలాం పాత్రలో నటిస్తున్న హీరో ధనుష్ గురించి ప్రశంసలు కురిపించారు. "ధనుష్ తప్ప ఈ పాత్రను ఎవరూ న్యాయంగా చేయలేరు. ప్రతి సన్నివేశంలో కలాం గారే కనిపిస్తారు" అని తెలిపారు. ఈ బయోపిక్‌లో కమర్షియల్ టచ్‌తో పాటు కలాం గారి జీవితం, స్ఫూర్తిదాయక క్షణాలను చూపించనున్నట్లు ఓం రౌత్ వెల్లడించారు. మొత్తానికి గత చేదు అనుభవాలను నుంచి తేరుకున్న ఓం రౌత్ ఎట్టకేలకు తన నెక్ట్స్ ప్రాజెక్టుని లైన్లో పెట్టాడు. మాజీ రాష్ట్రపతి, భారతరత్నం ఏపీజే అబ్దుల్ కలాం బయోపిక్ తీయనున్నట్లు ప్రకటించి అందరితో ఔరా అనిపించాడు.

'కలాం' అనే టైటిల్‌తో తీయబోయే ఈ చిత్రంలో కలాం పాత్రలో కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటిస్తున్నాడు. ఈ చిత్రానికి సంబంధించి 78వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో రిలీజ్ చేసిన పోస్టర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో పాల్గొన్న ఓం రౌత్ 'కలాం' విశేషాలను పంచుకుంటూ హీరో ధనుష్‌పై ప్రశంసలు కురిపించాడు. 'ధనుష్ వర్సటైల్ యాక్టర్. 'కలాం' మూవీకి ఆయన తప్ప మరెవరూ న్యాయం చేయలేరు. కలాం పాత్రలో ఆయన ఒదిగిపోయారు. ప్రతి సీన్‌లోనూ కలాంని గుర్తుకుతెస్తారు. నటనపై ఆయనకున్న అభిమానం అలాంటిది. కలాం బయోపిక్‌లో నటించడానికి ధనుస్ ఒప్పుకోవడం నా అదృష్టం. తనతో వర్క్ మొదలుపెట్టడం కోసం ఎంతో ఇంట్రస్ట్‌గా ఎదురుచూస్తు న్నా. కలాంని అభిమానించే ప్రతి ఒక్కరికీ నచ్చేలా, ప్రత్యేకమైన అనుభూతిని పంచేలా ఉంటుందని కచ్చితంగా చెప్పగలను' అని ఓం రౌత్ చెప్పుకొచ్చాడు.